ప్రజాశక్తి
ఆదివారం 29 అక్టోబర్ 2023 5 శ్రీ సత్యసాయి





రక్తదానం చేసిన పోలీసుకు జ్యూస్ అందజేస్తున్న ఎస్పీ

పేదల గుడిసెల తొలగింపు దుర్మార్గం

వ్యవసాయ కార్మిక సంఘం



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, పేదలు

ప్రజాశక్తి -పెనుకొండ

పట్టణంలోని మడకశిర రోడ్డులోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలు తొలగించడం దుర్మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని సిఐటియు ఆఫీస్ ఆవరణంలో ఇళ్ల స్థలాల సాధన కమిటీ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ శుక్రవారం రెవిన్యూ అధికారులు,వాలంటీర్లు , ధర్మవరం నుంచి వచ్చిన వైసీపీ కార్యకర్తలు పేదల గుడిసెలను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 400 మందికి సొంత ఇళ్లు, స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలు పట్టణంలో ఎనిమిది నెలల పాటు అనేక విజ్ఞప్తులు చేసి అర్హులుగా గుర్తించబడి చివరకు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. వీరికి పట్టాలు ఇచ్చి , కనీస సౌకర్యాలు కల్పించకుండా అధికారులు పాలకులకు ఊడిగం చేస్తూ కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా గుడిసెలు తొలగించి నష్టపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం కుమ్మక్కై పదుల సంఖ్యలో ధర్మవరం నుండి వైసిపి కార్యకర్తలను పిలిపించుకుని గుడిసెలకు నిప్పు పెట్టి విలువైనటువంటి వంట సామాగ్రి, మంచాలకు నిప్పు పెట్టారన్నారు. ఈ సంఘటన మొత్తం ఎమ్మెల్యే కనుసైగల్లో నడిచిందని విమర్శించారు. నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలను చూస్తుంటే ప్రశ్నించేవారు గానీ , హక్కుల కోసం ఎవరు పోరాడేవారు కాని ఉండకూడదని అధికారవర్గం నాయకులు భావిస్తున్నారని అర్థం అవుతుందన్నారు. పేదల స్థలాల సమస్యపై హైకోర్టులో కేసు ఉందని, ఈ విషయం నాలుగు రోజుల క్రితమే స్థానిక తహశీల్దార్ వారికి తెలిపామని అన్నారు. అయితే రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం హైకోర్టు విషయాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ గుడిసెలు తొలగించి అరెస్టులు చేసి భయభ్రాంతుల గురి చేస్తే భయపడేది లేదని ఉద్యమాన్ని ఆపేది లేదని ఈ సంఘటనతో పేదల ఐక్యతను మరింత పెంచి , పోరాట తీవ్రతరం చేస్తామని గుడిసెలు వేసుకున్న స్థలంలో పట్టాల సాధించేంతవరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇళ్లస్థలాల సాధన కమిటీ సభ్యులు రామకృష్ణ, ఉత్తప్ప, రామాంజనమ్మ, వెంకటలక్ష్మమ్మ, షబానా, సౌభాగ్య, లింగమ్మ, రమేష్, ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

ప్రజాశక్తి -పెనుకొండ

రొద్దం మండలంలోని కోగిర రెవెన్యూ పొలంలో 669 సర్వే నంబర్లలో గల ప్రభుత్వ మిగులు భూమిలో సాగులో ఉన్న పేదలకు భూమిపై హక్కు కల్పించాలని వ్యవసాయ కార్మికసంఘం నాయకులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద అధికారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ రొద్దం మండలం కోగిర రెవెన్యూ పొలంలో 669 సర్వే నంబర్లలో గల ప్రభుత్వ మిగులు భూమిని కోగిర, శ్యాపురం, కంబాలపల్లి , బొక్సంపల్లి , బీదాను పల్లి గ్రామాలకు చెందిన దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందిన భూమి లేని నిరుపేదలు కందులు , జొన్నలు , కొర్రలు పంట సాగు చేస్తున్నారన్నారు. వీటిని అసైన్మెంట్ చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని సంబందింత రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశామని చెప్పారు. అయితే వారు ఆభూమి తమ పరిధిలో లేదని అది అటవీ భూమి అని చెబుతున్నారన్నారు. అటవీ శాఖా పేరు చెప్పి టింబక్ట్ సంస్థ పేదలను భయభ్రాంతులకు గురి చేస్తూ పేదల వ్యవసాయ సాగు భూములకు అడ్డు పడుతున్నారని విమర్శించారు. ఆ సంస్థ పై స్థానిక పోలీస్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆ భూమి అటవీ శాఖ పరిధిలో వుందా లేదా అనే వివరాలు అందించాలన్నారు. ఒకవేళ పేదలు సాగు చేసుకుంటున్న భూమి అటవీశాఖ పరిధిలో ఉంటే చట్ట ప్రకారం పేదలకు హక్కులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు నారాయణ , వెంకట రాముడు , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య , జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశు లు, మండల కమిటీ నాయకులు తిప్పన్న , సాగుదారులు రామాంజనమ్మ, అనితమ్మ, మారుతి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, మహిళా రైతులు

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం వలన ఇతరుల ప్రాణాలు కాపాడిన వారవుతారని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాల ఆవరణంలో ఆర్డీటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసుస్టేషన్లలో, ఏఆర్ విభాగంలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని పౌరులు, ఆటో డ్రైవర్లు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని జిల్లా ఎస్పీ అభినందించి పండ్లు, జ్యూస్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటు అక్టోబర్ 31 వ వరకు జిల్లాలో నిర్వహించే పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో పలు సేవా కార్యక్రమాలను పోలీసులు చేపడుతున్నారన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ద్వారా జిల్లాలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం కొరత ఏర్పడకుండా చూడటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసే విషయంలో అపోహలు పడవద్దని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చెయ్యటం మంచిదని అన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో సేవలందించిన డాక్టర్లను ఎస్పీ శాలువాలతో సన్మానించి మెమొంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి. విష్ణు, డీఎస్పీ వాసుదేవన్, ఎఆర్ డిఎస్పి విజయ్ కుమార్, ఎఒ సుజాత, సిఐలు కొండారెడ్డి, రాజేంద్ర యాదవ్, ఆర్ఐలు టైటాస్, నారాయణ, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో 'పురం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

అనంతపురంలోని అశోక్‌నగర్‌లో గల ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదశ్ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కరాటే పోటీల్లో అండర్ 14, 17, 19 కేజీల క్యాటరిగిరిలో హిందూపురం విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కరాటే మాస్టర్ రఫీక్ ఆహ్మద్ తెలిపారు. ఈ పోటీలకు హిందూపురం రూరల్ మండలం ఎల్ఆర్‌జి పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఇందులో నిరీక్ష, కార్తిక్ గోల్డ్, సాబిర్, సాహిత్య, హిమశ్రీ లు సిల్వర్, చంద్ర కిషోర్, రుచిత లు బ్రౌంజ్ మెడల్స్ సాధించారన్నారు. విజేతలు పలువురు ప్రముఖుల చేతుల మీదుగా పథకాలు అందుకున్నారన్నారు. ప్రతిభా విద్యార్థులను విద్యాసంస్థల కార్యదర్శి బాలసుందరం, పాఠశాల హెచ్ఎం ప్రసాద్, ఎఒ సంజీవ రెడ్డి అభినందించారు.

జెవివి కృషి అభినందనీయం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మురళి మోహన్ అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలకు సంబందించిన పోస్టర్‌లను జెవివి నాయకులు, ఉపాధ్యాయులు శనివారం పట్టణంలోని జూనియర్ కళాశాల, బాలికల పాఠశాల ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, జెవివి అధ్యక్షులు రామకృష్ణ, చైతన్య గంగిరెడ్డి మాట్లాడుతు 33 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక విద్యార్థులు సైంటిఫిక్ జీవన విధానం అలవర్చుకునేందుకు కృషిచేస్తోందన్నారు. అందులో భాగంగా విద్యార్థి చెకుముకి సైన్సు మాసపత్రికను నడుపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు వెంకటరామిరెడ్డి, బాలగంగాధర నాయక్, అతావుల్లా, ఉగ్రప్ప, అంజనరెడ్డి, నాగరాజ గుప్త, రామకృష్ణ, అబ్దుల్ హక్, పాఠశాల హెచ్ఎం షిరీన్, ఉపాధ్యాయులు తీతా, షబా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా భవన నిర్మాణాలు వేగవంతం

కలెక్టర్ అరుణ్ బాబు



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ, తృణధాన్యాలను ప్రోత్సహించడం, రీ సర్వే వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి పర్చువల్ విధానంలో రెవెన్యూ అంశాలైన రీ సర్వే, జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ, జగనన్నకు చెబుదాం, వ్యవసాయ శాఖ, మిల్లెట్ ప్రోత్సాహం, జగనన్న పాల వెల్లువ, పశుసంవర్ధక శాఖ, ఉపాధి హామీ పథకం, జల జీవన్ మిషన్ తదితర అంశాలను కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్రాప్ వివరాలను సంబంధిత ఆర్‌బికెల వద్ద సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించడం జరిగిందని వాటిపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 29 లోపు రైతులు సంబంధిత అధికారులకు తెలపాలని అన్నారు. పిఎం కిసాన్ లో పొలానికి ఆధార్ అనుసంధానంలో పురోగతి చూపించాలన్నారు. ఆర్‌బికెలకు తగిన ఎరువులను కేటాయించి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ, డిఆర్‌డిఎ, మెప్మా శాఖలు సమన్వయంతో లబ్ధిదారులను ఎంపిక చేసి బ్యాంకర్ల ద్వారా రుణాలు మంజూరు చేయించాలన్నారు. పాడి పశువుల కొనుగోలుకు ఈ రుణాలు వినియోగించుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. 1,2,3, వ విడత భూముల రీ సర్వే లోని వివిధ దశల ప్రక్రియ, రీ సర్వే పూర్తి అయిన వాటిలో రాళ్ళ నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. అసైన్మెంట్ భూములలో కొనసాగుతున్న అర్హులైన లబ్ధిదారులను 22 (ఎ)నుంచి తొలగించి పూర్తి హక్కులు కల్పించే ప్రక్రియ వరకు చర్యలు తీసుకోవటానికి నవంబర్ 1 నాటికి అన్ని విధాల సిద్ధంగా ఉండాలని సూచించారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో లక్ష్యం మేరకు పూర్తి చేసి వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వివిధ స్థాయిలలో నిర్మాణాలలో ఉన్న ప్రాధాన్యత భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్దేశిత గడువులో పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చే విధంగా ఆయా శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, వ్యవసాయ అధికారి సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్, గృహ నిర్మాణ శాఖ పీడీ చంద్రమౌళి రెడ్డి, జిల్లాలోని ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శ నియమమని పూర్తి దాయకమని డిఆర్ఓ కొండయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక సాయి ఆరామం అతిథి గృహంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి కార్యక్రమంలో డిఆర్ఒ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ కషి ఉంటే మనుషులు ఋషులు అవుతారని వాల్మీకి మహర్షి నిరూపించారన్నారు. వేటగాడుగా, దారి దోపిడీ దొంగగా ఉన్న ఆయన తన తప్పులు తెలుసుకొని వాల్మీకి మహర్షిగా సమాజానికి ఉపయోగపడే విధంగా ఎన్నో శ్లోకాలు రచించారని, రామాయణ చరిత్రను రాసి లోకానికి సందేశం అందించారని అటువంటి మహానుభావులను మనం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక రామాయణమే కాకుండా ఎన్నో రచనలు చేసి ఆదికవిగా వాల్మీకి మహర్షి సమాజానికి నీతి నిజాయితీ వంటి అనేక సందేశాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వపరంగా ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కేశవ, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు గంగాధర్, బీసీ సంక్షేమ అధికారులు శివ రంగ ప్రసాద్, నిర్మల జ్యోతి, పాత్రికేయుడు పుల్లయ్య, వాల్మీకి శంకర్, పొట్ల గంగాద్రి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ : వాల్మీకి మహర్షి మహనీయులని ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్వీ.మాధవ్ రెడ్డి పేర్కొన్నారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షిని ఆదర్శప్రాయంగా తీసుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విష్ణు, ఎఆర్ డిఎస్పీ విజయ్ కుమార్, ఆర్ఐలు టైటాస్, నారాయణ పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

వైభవంగా ఉరుసు ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

లేపాక్షి మండలం నాగేపల్లి వద్ద గల హజ్రత్ పీర్ భక్తర్ వలి ఉరుసు ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి హజరత్ పీర్ భక్తర్ వలి దర్గా కమిటీ అధ్యక్షులు ముక్తియార్ ఆధ్వర్యంలో ప్రథమ గంధోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పెనుగొండ బాబయ్య స్వామి వంశస్థులు సయ్యద్ అబ్దుల్ రెహమాన్ సాబ్, షబ్బీర్ హుస్సేన్ సాబ్, బూదిలి మహబూబ్ సబ్ సమక్షంలో గంధాన్ని తీసుకొని వచ్చి స్వామివారికి అర్పించారు. ఈ వేడుకల సందర్భంగా అధ్యక్షులు మూర్తి ం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్యార్మీ పండుగను పురస్కరించుకొని ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 11వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. ఆదివారం సల్మాన్ అలీ, అర్షద్ అలీ, సిమ్రాన్, ఆఫ్రీన్ ల ఖావాలి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, వెంకటరమణప్ప, సమీవుల్లా, నరసింహ, సందీప్, ఆదిరామ రెడ్డి, కిష్టప్ప, బాబాజాన్, మహబూబ్ దౌల పాల్గొన్నారు.



స్వామి వారికి గంధం అర్పిస్తున్న దృశ్యం

డివిజన్ ప్రజలకు న్యాయం చేస్తా : ఆర్డీవో

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

డివిజన్ ప్రజలకు అన్ని విధాల న్యాయం చేకూర్చుతామని నూతన ఆర్డీవో జి.రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం మధ్యాహ్నం ఆర్డీవో కార్యాలయంలోని తన చాంబర్లో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని అధికారులు సిబ్బంది బొకేలుఇచ్చి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎఒకతిజున్ కుప్రా, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీదేవి, హంపయ్య, డివైఎస్ఒ గోపాల్, ప్రసాదు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సరి చూసుకోండి

కదిరి టౌన్ : ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సరి చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు సిబ్బందిని ఆదేశించారు. కదిరి పట్టణానికి సంబందించిన ఓటరు ముసాయిదా జాబిత విడుదల చేసిన నేపథ్యంలో శనివారం కదిరి మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు బిఎల్ఒల తో కమిషనర్ శ్రీ హరిబాబు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాగిధాన్యం కొనుగోలుపై శిక్షణ

ప్రజాశక్తి-మడకశిర

రాగి ధాన్యం కొనుగోలుపై శనివారం పట్టణంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మడకశిర, అగళి, అమరాపురం, గుడిబండ, రొళ్ల మండలాల ఆర్‌బికె సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం సిబ్బందికి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు రాగి కొనుగోలులో తీసుకోవాల్సిన నాణ్యతా ప్రమాణాలు, జాగ్రత్తలు, తేమశాతం, ఆన్‌లైన్లో కూపన్లు తీయడం, పేమెంట్ ఆర్డర్ తయారీపై శిక్షణ ఇచ్చారు. జెసి చేతన్ మాట్లాడుతూ రైతులు పండించిన రాగులకు మద్దతు ధర అందేటట్లు చూడాలని క్షేత్రస్థాయి సహాయకులను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన రాగులను మళ్లీ పిడిఎస్ ద్వారా ప్రజలకు ఉచితంగా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి కృష్ణానాయక్, డిఆర్డిఎ పిడి నరసయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణమీనన్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి



కరపత్రాన్ని అందజేస్తున్న దీపిక

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-హిందూపురం


ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక అన్నారు. హిందూపురం రూరల్ మండలం చెలివెందుల గ్రామంలో, పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సర్పంచి ఉపేంద్ర కుమార్ రెడ్డితో కలిసి ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణలత, ఎంపిడిఒ నరేంద్ర కుమార్ ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్లు బాలసుబ్రమణ్యం, వాణి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరిహారం అందజేత

ప్రజాశక్తి - చిలమత్తూరు

చిక్కబళ్లాపూర్ వద్ద జరిగిన ప్రమాదంలో మృతిచెందిన చిలమత్తూరు మండలం మొరంపల్లి గ్రామానికి చెందిన గణేష్ కుటుంబానికి అధికారులు ఎక్స్‌గ్రేషియా అందజేశారు. ఈసందర్భంగా రూ.5 లక్షల విలువైన చెక్‌ను తహశీల్దార్ నాగరాజు, సర్పంచి మురళీ చేతుల మీదుగా మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.

కొత్తచెరువు : ఇటీవల కర్నాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం మంజూరు కావడంతో శనివారం ఎమ్మెల్యే డి.శ్రీధర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. గోరంట్లపల్లికి చెందిన హరిజన పవన్‌కుమార్ మృతి చెందగా అతడి భార్య కుళ్లాయమ్మకు రూ. 5 లక్షల చెక్కు, ఒడిసి మండలంలో వెంకటనారాయణ, సుబ్బమ్మ మృతిచెందగా వారి కుమారులు రాజశేఖర్, రాజేష్‌లకు రెండు రూ. 5 లక్షల చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ భాగ్యరేఖ, తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, జడ్పిటిసి గంగాదేవి, నాయకులు రెడ్డప్పరెడ్డి, వాల్మీకి శంకర్, షాజహాన్, నాగరాజు, సోమశేఖర్‌రెడ్డి, భాస్కర్, ఎల్లప్ప పాల్గొన్నారు.



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

15న ప్రజారక్షణభేరి బహిరంగ సభ

ప్రజాశక్తి-కదిరి టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నవంబర్ 15వ తేదీ విజయవాడలో చేపట్టనున్న ప్రజారక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బడా సుబ్బిరెడ్డి, పట్టణ కార్యదర్శి జిఎల్ నరసింహులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ప్రజా ప్రణాళిక కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి విధానాలను ఎండగడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్, బాబ్‌జాన్, ఆంజనేయులు, ఫాజిల్, కృష్ణనాయక్, శంకర్‌రెడ్డి, విజయ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజారక్షణభేరి పోస్టర్లు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రజాశక్తి-కొత్తచెరువు

మేజర్ గ్రామపంచాయతీలో సమస్యలు తిష్టవేసినా అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే స్థానిక బసవన్నకట్ట ముస్లిం కాలనీలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తాగునీరు, డ్రెయినేజీ, రహదారుల ఆక్రమణ, తదితర సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పంచాయతీ కార్యదర్శి గోపాల్ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఫిర్యాదు చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలువురు మహిళలు కోరగా మైలేపల్లి, నాగిరెడ్డిపల్లి వద్ద స్థలాలను పరిశీలిస్తున్నామని త్వరలోనే పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బరాన్‌సాబ్, తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎఒ నటరాజు, ఎంఇఒ జయచంద్ర, ఇఒఆర్‌డి సిద్ధారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ జెఇ ఓబులేసు, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి సర్పంచి రాధానాగరాజు, ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

అభివృద్ధి కార్యక్రమాలను విస్తరింపజేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరింపజేసి, ప్రజల సమస్యలు పరిష్కరించేలా అధికారులు, కౌన్సిలర్లు చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మీ ఆధ్వర్యంలో శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముందుగా అజెండాలోని 114 అంశాలను చదివి వినిపించి ఆమోదింపజేశారు. తదుపరి కౌన్సిలర్లు బూసెట్టి రామకృష్ణ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, మాసపల్లి సాయికుమార్, బ్రహ్మయ్యచారి, వైస్ ఛైర్మన్ వేముల జయరాంరెడ్డి, తదితరులు మున్సిపల్ స్థలాల ఆక్రమణ, శ్మశాన వాటికకు స్థలం, పాత శ్మశాన వాటికలో బర్నింగ్ మిషన్, వీధి దీపాలు, డ్రెయినేజీ, తదితర సమస్యలను ఏకరువు పెట్టారు. వీటిపై కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఇంజినీరింగ్ ఇఇ సత్యనారాయణ, డిఇ వన్నూరప్ప, మున్సిపల్ మేనేజర్ ఆనంద్‌కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు షంషాద్ బేగం, వేముల జయరాంరెడ్డి, లింగం నిర్మల, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కో ఆప్షన్ మెంబర్ భూ శెట్టి రామకృష్ణ, కార్యాలయ అధికారులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

'జగన్ పాలనలో గ్రామ స్వరాజ్యం సాకారం'

ప్రజాశక్తి-బత్తలపల్లి

సిఎం జగన్ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జడ్పిటిసి కోటి సుధ, సర్పంచి కమతం వరలక్ష్మీ పేర్కొన్నారు. మండల పరిధిలోని సంజీవపురం గ్రామంలో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, డిజిటల్ గ్రంథాలయ భవనాలను శనివారం వారు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారన్నారు. రైతులకు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఆర్‌బికెలను ఏర్పాటు చేశారన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి వైద్యం అందుబాటులోకి తెచ్చిందన్నారు. విజ్ఞానం పెంపొందించుకునేందుకు డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంగలరెడ్డి, గుర్రం వనజ, వైద్యాధికారులు గంగిరెడ్డి, రామకష్ణ, ఓబిరెడ్డి రైతం విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ జయరాంరెడ్డి, రామ్‌భూపాల్‌రెడ్డి, బండి వీరనారప్ప, సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి త్రివేణి, తదితరులు

పార్టీ కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు : పల్లె

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

టిడిపి కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పల్లె మాట్లాడుతూ విభేదాలను వీడి రాబోమే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. బూత్ లెవెల్ కన్వీనర్లు, క్లస్టర్ కమిటీ సభ్యులు, ఓటరు లిస్టులో తప్పులు, అభ్యంతరాలను అధికారుల దృష్టికి తేవాలన్నారు. చంద్రబాబు త్వరలో విడుదల అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. 'న్యాయం గెలవాలి' బస్సు యాత్ర నియోజకవర్గంలో నిర్వహిస్తామని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆరు మండలాల కన్వీనర్లు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బచ్చల పుల్లయ్య, నాయకులు శ్రీరామ్‌రెడ్డి, బొమ్మయ్య, సామకోటి ఆదినారాయణ, మహమ్మద్ రఫీ, పుల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

ఇబ్బందిపెట్టిన ఏ ఒక్కరినీ వదలం : పరిటాలశ్రీరామ్

ప్రజాశక్తి-ధర్మవరలో టౌన్

టిడిపి శ్రేణులను ఇబ్బందులకు గురిచేసిన ఏ ఒక్కరినీ అధికారంలోకి వచ్చాక వదలమని, అంతకింత బదులు తీర్చుకుంటామని నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. పటణంలోని ఎర్రగుంట సర్కిల్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా వాల్మీకి, ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరిటాల శ్రీరామ్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, వైసిపి అరాచకాలు, దాడులు, దౌర్జన్యాల గురించి వివరించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల విజయకుమార్, కమతం కాటమయ్య, నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, తెలుగుమహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ఎంపీ మాధవ్.. నోరు అదుపులో పెట్టుకో.. : గుండుమల

ప్రజాశక్తి-మడకశిర

ఏ రాజకీయ నాయకుడైనా హద్దు మీరి మాట్లాడితే వారికి మనుగడ ఉండదని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని బాలాజీ నగర్ టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపి గోరంట్ల మాధవ్ చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. గోరంట్లలో పాత్రికేయుడిపై దాడి హేయమైన చర్య అన్నారు. ఉమ్మడి జిల్లాలో రైతులు వేరుశనగ పంట సాగు చేసి నష్టపోయారని, ప్రభు త్వం, అధికారులు వెంటనే స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి, కౌన్సిలర్ ఉమాశంకర్, తిమ్మరాజు, రామకృష్ణ, బద్రి, సోము, కరియన్న, రమేష్, చంద్ర, రామప్ప, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల

టాప్ ప్రయాణం ప్రమాదమని తెలిసినా..!

ప్రజాశక్తి-రొద్దం

నిత్యం ఎక్కడో ఓ చోట వాహనాలు ప్రమాదానికి గురవడం, ప్రజలు ప్రాణాలు కోల్పోవడం తరచూ వింటూ ఉంటాం.. చూస్తూ ఉంటాం. సురక్షితం కానీ ప్రయాణం ప్రమాదకరమని తెలిసినా కొందరు నిర్లక్ష్యంగా, ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణాలు సాగిస్తున్నారనడానికి పక్క చిత్రంలోని వ్యక్తులే నిదర్శనం. కొంతకాలంగా కర్నాటక వ్యాపారులు రొద్దంకు వచ్చి పత్తి కొనుగోలు చేసి లోడ్ చేసుకుని వెళ్తుంటారు. అందులో భాగంగా పదుల సంఖ్యలో కూలీలు లారీ టాప్‌పై ఇలా ప్రమాద కర పరిస్థితిలో ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో శనివారం ఓ లారీ టాప్‌పై కూర్చొని కూలీలు ప్రయాణం సాగించారు. ప్రతి సోమవారం కర్నాటకలోని పావగడలో గొర్రెలు, మేకల సంత జరుగుతుంది. ఆ సంతకు వివిధ ప్రాంతాల నుంచి రొద్దం మీదుగా తెల్లవారుజామున 4 గంటలకు నాలుగు చక్రాల వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణాలు సాగిస్తుంటారు. కావున ఏదైనా ప్రమాదం జరిగి వారి కుటుంబాలు రోడ్డున పడక ముందే పోలీసులు ఇలాంటి ప్రయాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.



లారీ టాప్‌పై కూర్చొని ప్రయాణం చేస్తున్న కూలీలు

జాతీయ శాస్త్రవేత్తల బృందం పరిశీలన

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి వ్యవసాయ పరిశోధన స్థానాన్ని శనివారం జాతీయ శాస్త్రవేత్తల బృందం సందర్శించింది. ఈ బృందంలోని సభ్యులు డాక్టర్ నటరాజ(గుజరాత్), డాక్టర్ రాజన్న(కర్నాటక), తమిళనాడు నుంచి డాక్టర్ తిరువరసన్, డాక్టర్ మహాలింగం కదిరిలో జరుగుతున్న పరిశోధనలను పరిశీలించారు. పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ డి.సంపత్‌కుమార్ ఇక్కడి పరిశోధనలు, కొత్త రకం వంగడాల గురించి వారికి వివరించారు. వేరుశనగ నూతన రకాల ఆవిష్కరణ దిశగా జరుగుతున్న పరిశోధనలను పరిశీలించి కదిరి లేపాక్షి రకాన్ని అభివృద్ధి పరిచేలా జరుగుతున్న కృషిని వారు అభినందించారు. వేరుశనగలో నానో యూరియా, నానో జింక్, నానో కాల్షియం వాడకంపై జరుగుతున్న పరిశోధనలను పరిశీలించి వీటి గురించి రైతాంగానికి తగినంత సమాచారం అందజేసి రైతులు నానో ఎరువులు వాడి ఖర్చులు తగ్గించుకునే దిశగా చేస్తున్న కృషిని అభినందించారు. వేరుశనగలో కలుపు నివారణ కోసం నూతన కలుపు మందులపై జరుగుతున్న పరిశోధనలను పరిశీలించా రు. శాస్త్రవేత్తలు డాక్టర్ రాజేష్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ వేమనలను అభినందించారు. ఇక్కడ మరిన్ని పరిశోధనలు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని శాస్త్రవేత్తలు వారిని కోరారు. క్షేత్ర పరిశీలనలో సాంకేతిక సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



కదిరి వ్యవసాయ పరిశోధన స్థానంలో పంటలను పరిశీలిస్తున్న జాతీయ శాస్త్రవేత్తల బృందం



మొక్కజొన్న పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

మొక్కజొన్న పంటకోత ప్రయోగం

మడకశిర : మండల పరిధిలోని తుంబినకుంట గ్రామంలో శనివారం ఖరీఫ్-2023 లో వేసిన మొక్కజొన్న పొలంలో ఎఒ రాజ్యలక్ష్మి సమక్షంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. తుంబినకుంట గ్రామంలో వర్షధారం కింద తిమ్మక్క పొలం సర్వే నెంబర్:45లో 1.06 ఎకరాల విస్తీర్ణంలో 5-5 మీటర్లలో పంట కోత ప్రయోగం నిర్వహించగా 8.250 కిలోల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎఇఒ, విహెచ్ఎ, వాలంటీర్, రైతులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

గాండ్లపెంట : మండల పరిధిలోని సోమయాజులపల్లి సచివాలయాన్ని శనివారం ఎంపిడిఒ రామానాయక్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. సచివాలయానికి వచ్చే ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అందేటట్లు చూడాలన్నారు.

యువగళం వాలంటీర్‌కు 'పల్లె' పరామర్శ

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని మామిళ్లకుంట క్రాస్‌కు చెందిన యువగళం వాలంటీర్ మందల యశ్వంత్ చౌదరిని శనివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పరామర్శించారు. చంద్రబాబు అరెస్టు అయిన రోజు పలువురు యువగళం వాలంటీర్లను సైతం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారిలో మామిళ్లకుంట క్రాస్‌కు చెందిన మందల ప్రసాద్, యశోదమ్మ దంపతుల చిన్న కుమారుడు మందల యశ్వంత్ చౌదరి 47 రోజులు జైలులో ఉండి శుక్రవారం విడుదలై గ్రామానికి వచ్చారు. విషయం తెలుసుకున్న పల్లె వారి ఇంటికి వెళ్లి యశ్వంత్‌ను పరా మర్శించారు. పార్టీ తరఫున ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి చర్యలు

పుట్టపర్తి క్రైమ్ : గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి ఎంఆర్‌పిఎస్‌ను బలోపే తం చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నా మని జిల్లా అధ్యక్షుడు ఎంవైపి ఓబులేసు తెలిపారు. స్థానిక అంబేద్కర్ భవనంలో శనివారం ఎంఆర్‌పి ఎస్ సభ్యులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిం చారు. ధర్మవరం నియోజకవర్గ, మండల అధ్యక్షు లుగా రామాంజనేయులు, సాకే ఆదిశేషును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓబులేసు మాట్లాడుతూ మిగతా నియోజకవర్గ కమిటీలను త్వరలోనే నియమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్, యువసేన అధ్యక్షులు మాధవ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

నంబులపూలకుంట : జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన పిడి సుహాసినిబాయిని శనివారం స్థానిక పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఎపి మూడో స్థానంలో రావడం ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్‌రెడ్డి, ఇంద్రప్రసాద్, శివయ్య, ఆంజనేయులునాయక్, శంకర్‌రెడ్డి, వేమాజయప్రతాప్, సురేంద్ర, జయకుమాంనాయక్, తదితరులు పాల్గొన్నారు

ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-ముదిగుబ్బ

అనంతపురం-కదిరి హైవేపై ప్రయాణిస్తున్న వాహనాల డ్రైవర్లకు శనివారం స్థానిక పంగల్ రోడ్డు సమీపంలో ఎస్ఐ వంశీకృష్ణ అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనంలో ఎక్కించరాదని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కువమంది ప్రయాణిస్తున్న వాహనాలను గుర్తించి వేరే వాహనాల్లో పంపించారు. డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పోలీసులు నరసింహా, వెంకటనారాయణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

బత్తలపల్లి : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరా మిరెడ్డి పేర్కొన్నారు. తాడిమర్రి ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం నిర్వహిం చిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచుల ద్వారా సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి శాఖల వారీగా అధికారుల తో సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. సమావేశంలో విజయలక్ష్మి, జడ్పిటిసి సావిత్రమ్మ, వైస్ ఎంపిపి కృష్ణంనాయుడు, సర్పంచులు రామాపురం పుల్లయ్య, ఆత్మకూరు నారాయణరెడ్డి, పిన్నదరి ఆదినారాయణ, వెటర్నరీ డాక్టర్ గురునాథ్‌రెడ్డి, ఎఒ రమాదేవి, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీలో డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలు

పుట్టపర్తి క్రైమ్ : ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్గో డోర్ డెలివరీపై విస్తృత ప్రచారం చేయాలని డిపిటిఒ మధుసూదన్ పిలుపునిచ్చారు. స్థానిక డిపోలో శనివారం ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ నెల 26 నుంచి నవంబర్ 25వ తేదీ వరకూ ప్రచార మహోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు అత్యంత విశ్వసనీయమైన, సరసమైన ఆర్టీసీ కార్గో సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. దసరా పండుగ సందర్భంగా డిపోలో ఎక్కువ ఆదాయం తెచ్చిన ఉద్యోగులను, సెప్టెంబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఆదర్శ డ్రైవర్లు, కండక్టర్లకు నగదు పురస్కారం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ షేక్ ఇనయతుల్లా, ఎస్‌టిఐ పెద్దన్న, ఎంసి విజయానంద్, సూపర్‌వైజర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.



డోర్ డెలివరీ పై అవగాహన కల్పిస్తున్న డిపిటిఒ మధుసూదన్

ఎపిలో దుర్మార్గ పాలన

టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి

ప్రజాశక్తి-పెనుకొండ

రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతోందని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి ధ్వజమెత్తారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద శనివారం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. బికె మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత చర్యలను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఘనత టిడిపిదే అన్నారు. కియా పరిశ్రమ, గొల్లపల్లి రిజర్వాయర్, మారుమూల గ్రామాలకు సైతం రహదారులు, సీసీ రోడ్లు, వీధి లైట్లు, తదితర అభివద్ధి పనులు చేశామన్నారు. 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పిజి నరసింహులు యాదవ్, మండల కన్వీనర్లు సిద్దయ్య, సిద్దలింగప్ప, నరహరి, లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ రవిశంకర్, టౌన్ మహిళా కన్వీనర్ బోయ గాయిత్రి, నాయకులు కురుబ కృష్ణమూర్తి, రొద్దం నరసింహులు, జివిపి నాయుడు, చిన్నప్పయ్య, కేశవయ్య, చిన్నవెంకటరాముడు, రఘువీర చౌదరి, రామలింగ, దేవానరసింహప్ప, శ్రీనివాసులు, రామకృష్ణ, సంజీవరెడ్డి, సత్యనారాయణ, అనసూయమ్మ, బేబి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బికె పార్థసారథి

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-నల్లచెరువు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఎంపిపి రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ఎంపిపి మాట్లాడుతూ సిఎం జగన్ ఇచ్చిన హామీలన్నిటినీ తూచ తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. మండలంలో అనేక గ్రామాలకు తారు రోడ్లు వేసిన ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డిని మరోమారు గెలిపించుకోవాలని కోరారు. కొందరు అధికారులు వారి శాఖ మీద పర్యవేక్షణ లేకుండా తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారని, ఇకనైనా ప్రజల కోసం పని చేయాలని హితవు పలికారు. సమావేశంలో ఎంపిడిఒ శకుంతల, ఎస్ఐ కెఎం లింగన్న, ఐకెపి ఎపిఎం రమణమ్మ, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెల వద్దకు రోడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి-చిలమత్తూరు

జగనన్న లే అవుట్ లో పేదలు వేసుకున్న గుడిసెల వద్దకు వెళ్లేందుకు శనివారం హైవే పక్కన ఉన్న సర్వీస్ రోడ్డులో ముళ్ల పొదలు తొలిగించారు. లే అవుట్‌కు వెళ్లేందుకు గతంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసినా అది ముళ్ల పొదలతో నిండిపోయిన నేపథ్యంలో పేదలందరూ కలిసి శ్రమదానం చేపట్టారు. మొత్తం పిచ్చి మొక్కలు తొలిగించి శుభ్రం చేశారు. ప్రభుత్వం లేఅవుట్‌లో మౌలిక వసతులు కల్పించాలని, గుడిసెలకు పట్టాలు మంజూ రు చేయాలని వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, లక్ష్మీనారాయణ, రామచంద్ర, సదాశివరెడ్డి, నాగప్ప, చందు, శివ, మణి, తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-బత్తలపల్లి

తాడిమర్రి మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సద్దల ఆదినారాయణ గతంలో అనారోగ్యంతో మృతిచెందాడు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 5 లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అతడి భార్య సద్దల కవితకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి సావిత్రి భాస్కర్ రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ వైటి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిడిఒ విజయలక్ష్మి, ఎపిఒ సంజీవరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ ఉద్యోగికి గాయాలు

ముదిగుబ్బ : మండల పరిధిలోని నాగారెడ్డిపల్లి బ్రిడ్జి దగ్గర కదిరి వైపు నుంచి వస్తున్న బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ముదిగుబ్బకి చెందిన మల్లేశ్వరప్ప పుట్టపర్తి ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పని చేస్తున్నాడు. కదిరిలోని బ్లూ మూన్ పాఠశాలలో కుమారుడి ఫీజు కట్టేందుకు ముదిగుబ్బ నుంచి ద్విచక్ర వాహనంపై కదిరికి వెళ్తుండగా బ్రిడ్జి సమీపంలో బస్సు ఢీకొనడంతో అతడికి కాలు విరిగింది. పట్నం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అతడిని కదిరి ఆసుపత్రి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాల ట్యాంకర్ బోల్తా

బత్తలపల్లి : మండల పరిధిలోని కట్టకిందపల్లి సమీపంలో అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై శనివారం పాల ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాలు.. తిరుపతి నుంచి మండలంలోని లింగారెడ్డి పల్లి సమీపంలో ఉన్న శ్రీజ పాల డెయిరీకి పాలు తీసుకొస్తుండగా తెల్లవారుజామున కట్టకిందపల్లి సమీపంలోకి డ్రైవర్ నిద్ర మత్తు వల్ల ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్‌కు స్వల్పగాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని వెళ్లిపోయాడు. ట్యాంకర్‌లోని పాలు నేలపాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై పడిపోయిన ట్యాంకర్‌ను పక్కకు తొలగించారు.

పోస్టల్ ఉద్యోగి అరెస్టు

నల్లచెరువు : మండల పరిధిలోని ఉబిచెర్ల బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.రవి నాయక్(35)ను శనివారం ఎస్ఐ లింగన్న అరెస్టు చేశారు. ఖాతాదారుల సొమ్ము రూ. 54,900ను పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేయకుండా స్వలాభానికి వాడుకొని దుర్వినియోగం చేయడంతో నల్లచెరువు పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. రవినాయక్‌ను కదిరి కోర్టులో హాజరుపరచగా కదిరి సబ్-జైలుకు తరలించినట్లు తెలిపారు.

మృతుల కుటుంబాలకు చెక్కుల అందజేత

పెనుకొండ : కర్నాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5 లక్షల సాయం ప్రకటించింది. దీంతో శనివారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మృతి చెందిన వ్యక్తుల కుటుం బాలకు ఎమ్మెల్యే శంకరనారాయణ ఆ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఒ భాగ్యరేఖ, తహశీల్దార్ సురేష్, అధికారులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆర్టీసీ బస్టాండ్‌లో లక్కీడ్రా

లేపాక్షి : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం అధికారులు లక్కీ డ్రా నిర్వహించగా ముఖ్య అతిథిగా హిందూపురం డిపో మేనేజర్ అంపన్న హాజరయ్యారు. హిందూపురం నుంచి కొడికొండ చెక్‌పోస్ట్ వెళ్లే పల్లె వెలుగు బస్సుల్లో గిఫ్ట్ బాక్స్‌లు ఏర్పాటు చేశామని, అందులో వేసిన టికెట్ల అడ్రస్ ఆధారంగా ప్రతి నెలా లక్కీ డ్రా తీస్తున్నామన్నారు. అందుల సుమ, వెంకటేష్, లావణ్యలకు వరుసగా మొదటి మూడు బహుమతులు దక్కాయి. హిందూపురం పట్టణంలోని డాక్టర్ అనిల్ సౌజన్యంతో వారికి బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో లేపాక్షి ఆర్టీసీ కంట్రోలర్ బాషా, సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

కోర్టు రికార్డుల పరిశీలన

పెనుకొండ : హిందూపురం రెండవ అదనపు జిల్లా జడ్జి కె.శైలజ శనివారం పట్టణంలోని కోర్టును సందర్శించి రికార్డుల ను పరిశీలించారు. అనంతరం ఆమె పెనుకొండ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ముజిబ్ పసల సయ్యద్‌తో కలిసి స్థానిక బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డి.నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టులో సౌకర్యాలు, కోర్టు కేసులు త్వరగా విచారణ పూర్తి చేసేందుకు సహాయ సహకారాలపై చర్చించారు. అలాగే బార్ అసోసియేషన్ హాలులో సౌకర్యాలను పరిశీలించి న్యాయవా దులను అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మోహన్‌నాయక్, శ్రీనివాసులు, నాగార్జున, నాగిరెడ్డి, జావిద్, విక్రాంత్‌నాయక్, జయకళ, గుండాచారి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి హేయం

కదిరి అర్బన్ : ప్రజా రవాణా వ్యవస్థలో రాత్రనక, పగలనక విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లపై కొందరు వ్యక్తులు దాడులు చేయడం హేయమైన చర్య అని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిమోహన్ పేర్కొన్నారు. అనంతపురం, కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై దుండగులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై హోం మంత్రి వెంటనే ప్రకటన జారీ చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘటనకు నిరసనగా ఆదివారం కదిరి డిపోలో సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు అవుతామని తెలిపారు.

ఘనంగా వాల్మీకి జయంతి


వాల్మీకి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పరిటాల శ్రీరామ్


వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి


బత్తలపల్లిలో వాల్మీకి చిత్రపటానికి నాయకుల నివాళి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వాల్మీకుల ఆరాధ్యదైవం వాల్మీకి మహర్షి అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద ఉన్న వాల్మీకి విగ్రహానికి ముందుగా వాల్మీకి సంఘం నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు బోయ రవిచంద్ర, తలారి చంద్రమోహన్ బాబు, బొట్టు కిష్ణ, చీమల రామాంజి, చీమల సూరి, చీమల నాగరాజు, జింకల రాజన్న, ట్రైలర్ గోపాల్, అంకే దుర్గేశ్, పూజా మొబైల్ సాయి, పూలకుంట్ల మహేశ్, డిష్ లచ్చి, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : సోమందేపల్లిలోని వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్యే శంకరనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారథి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక వాల్మీకులు జ్యోతులు ఎత్తుకొని గ్రామవీధుల్లో తిరిగారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, ఎంపిటిసిలు నాగప్ప, పూజారి ఈశ్వరయ్య, ఆంజనేయులు, నీరుగంట చంద్రశేఖర్, శ్రీనివాసులు, వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్లలో వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో ముందుకు సాగాలని సూచించారు. సామాజిక న్యాయాన్ని చేతల్లో చూపించిన నాయకుడు సిఎం జగన్ అన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, వైసిపి నాయకులు సాయి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు జిలాన్‌బాషా, ఎంపిపి రాము, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి, గోరంట్ల, హిందూపురం, కుటాగుళ్లలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకలకు వాల్మీకి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు రాజశేఖర్‌బాబు, లక్ష్మీనారాయణ, పాలసముద్రం నరసింహులు, సుధాకర్, అంజనప్ప పాల్గొన్నారు.

కొత్తచెరువు : వాల్మీకి మహర్షిని సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సూచించారు. ఆయన స్థానిక బుక్కపట్నం రోడ్డులోని వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు రెడ్డప్పరెడ్డి, నాగరాజు, షాజహాన్, మటన్ శంకర్, వాల్మీకి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, పరిశీలకులు పులివెందుల పార్థసారథిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. బేగార్లపల్లి గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మనోహర్, ఓబన్న, మాధవరాజు, మోహన్, కౌన్సిలర్ ఉమాశంకర్, భక్తర్, తిమ్మరాజు, వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి తాలూకా యుటిఎఫ్ నాయకులు కె.భూతన్న, డి.నరసింహప్ప, వై.జోగప్ప, బి.నంజప్ప, ఎన్.రామంజి, మహేష్, హెచ్.సుదర్శన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గాండ్లపెంట : గాండ్లపెంటలో వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌ఐ ఎ.వెంకటనారాయణ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, మేకల నరసింహులు, జయరాములు, రామాంజి, శివ, నవీన్, రాజేశ్వరి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వాల్మీకి సంఘం జిట్లా అధ్యక్షులు ముష్టూరు బోయ సాంబ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాఘవంపల్లి మందల శ్రీనివాసులు, సాకే గోపాల్, నారాయణస్వామి, శేఖర్, రామంజి పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండల కేంద్రంతో పాటు అగ్రహారం, పాముదుర్తి, కృష్ణాపురం, తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుక్కపట్నంలో వాల్మీకి రామాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రి రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. సర్పంచి నాగలక్ష్మిరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాల్మీకి చిత్రపటాన్ని గ్రామ పురవీధులో ఊరేగించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు ఎర్రకేసి, బాలు, గొర్ల కృష్ణ, మోహన్, అక్కులప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

గోరంట్ల : స్థానిక బస్టాండ్‌లో ఉన్న వాల్మీకి విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షులు కేసప్ప, శంకర, నరేంద్ర, నరసింహులు, వినోద్, అంజి, తదితరులు పాల్గొన్నారు

గోరంట్ల రూరల్ : స్థానిక బస్టాండ్ సర్కిల్‌లోని వాల్మీకి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు అన్నపూర్ణ హోటల్ ఆదినారాయణ, కేశవ, మదన్‌మోహన్‌కుమార్, అడవి శంకర, విజయసింహా ఆధ్వర్యంలో విగ్రహం ఎదుట అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అరుణమ్మ, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం వాల్మీకులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి, తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, బాలచంద్ర, ఎంపిటిసి శివమ్మ, రామకష్ణ, సర్పంచులు చంద్ర, కిష్టయ్య, శంకర్, పవన్, హరి, నాగార్జున, ఎర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : స్థానిక బోయపేటలో ఉన్న వాల్మీకి విగ్రహానికి బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ్యులు వెంకటేశులు, రామకృష్ణ, పెనుకొండ రవికుమార్, మునిమడుగు నరసింహులు, కోనాపురం కొల్లప్ప, కొగిర గంగాధర, శెట్టిపల్లి నరసింహులు, మంగపురం లక్ష్మానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలో శనివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బోయ సామాజికవర్గం వారితో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుటనున్న వాల్మీకి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి బోయవీధిలోనున్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంగజాల రాజు, వట రమేష్, కాంట్రాక్టర్ రామయ్య, చింతకాయల నరేష్ , వైసిపి నాయకులు, కౌన్సిలర్లు, వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : మహర్షి వాల్మీకి ఆదర్శనీయుడని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగాపట్టణంలోని వాల్మికి సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, మధుమతి రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు, ఎపి ఆగ్రోస్ ఛైర్మేన్ నవీన్ నిశ్చల్, టిడిపి నాయకులు, వాల్మీకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున మహిళలు జ్యోతులతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బలరామిరెడ్డి, ఎంహెచ్ రామాంజి, బిఎన్ మూర్తి, ఆకుల సూరి, వెంకటటరమణ, రాజు, కాలవ రాము, ప్రసాద్, ముద్దరంగప్ప, శివశంకర్, సోమశేఖర్, రమేష్ కుమార్ పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబికాలక్ష్మినారాయణ, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



ఆరోగ్యసురక్ష బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న ఛైర్‌పర్సన్, తదితరులు



హిందూపురంలో మాట్లాడుతున్న దీపిక

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ప్రజలందరి ఆరోగ్యమే ప్రభుత్వం లక్ష్యమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని శాంతినగర్, లింగశెట్టి పాలెం సచివాలయాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ రెండు క్యాంపుల వద్ద 534 మంది రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, జెసిబి రమణ, వైద్యులు వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బత్తలపల్లి : రాష్ట్ర ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని, వారికి సత్వరమే వైద్యం అందించాలన్న లక్ష్యంతో సిఎం జగన్ పని చేస్తున్నారని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జడ్పిటిసి కోటి సుధ, ఎంపిడిఒ సాయిమనోహర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని సంజీవపురం విలేజ్ హెల్త్ క్లినిక్ ఆవరణలో శనివారం సర్పంచి కమతం వరలక్ష్మీ అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు గంగిరెడ్డి, రామకృష్ణ, కీర్తి, సమీరారెడ్డి, వాసంతి 336 మందికి చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమతం ఈశ్వరయ్య, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ జయరామిరెడ్డి, బయపురెడ్డి, రామ్‌భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచి రాధా నాగరాజు, డిప్యూటీ తహశీల్దార్ స్వాతి తెలిపారు. సచివాలయం-3 పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సునీల్‌కుమార్, మమత, జ్యోతి, ఎఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురం : పేదలకు మెరుగైన వైద్యం అందిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహిస్తోందని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక అన్నారు. శనివారం రూరల్ మండలం కిరికెర-1 గ్రామ సచివాలయంలో సర్పంచి సౌభాగ్యమ్మ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇన్‌చార్జ్ దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, ఎంపిడిఒ నరేంద్ర బాబు, జెడ్‌పిటిసి నాగభూషణప్ప, మండల కన్వీనర్ సందేబిదనూరు రాము, ఎంపీటీసీలు ధనుంజయ రెడ్డి, కవిత, సర్పంచులు ఆనంద్, దేవరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి చేరిన వారితో పార్థసారధి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి -పెనుకొండ

మండల పరిధిలోని గుట్టూరు గ్రామ పంచాయతీ వైసిపి సర్పంచి సుబ్బరాయుడు, డికె.నాగప్ప, బోయ నాగ రాజు, ఆదిశేషు ఆధ్వర్యంలో 10 కుటుంబాలు శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద పార్టీలోకి చేరా రు. వారికి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, నియోజకవర్గం పరిశీలకులు నరసింహయాదవ్ టిడిపి కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో ఎస్ఎం.ఫకృద్దీన్, బోయ నాగేంద్ర, బోయ లింగమయ్య, కురుబ ఆదినారాయణ, బోయ ముత్యాలు, సంతోష్, సాధిక్‌వలి, రిజ్వాన్, హరిజన నరేష్, బాబు, తదితరులు వున్నారు. కార్యక్రమంలో నాయకులు కేశవయ్య, శ్రీనివాసులు, లక్ష్మినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.